## అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి సుబ్బయ్య

**చర్లపల్లి, ఏప్రిల్ 29:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని అగ్నిమాపక అధికారి సుబ్బయ్య పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ చక్రీపురంలోని చక్రీవిద్యానికేతన్ స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాద జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని, అగ్ని ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు, సూచనలు పాటించాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితిలో ప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది చేసిన సూచనలు, మార్గదర్శకాలను పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, పిట్టల నాగరాజు, ఉపాధ్యాక్షులు శివశంకర్‌రెడ్డిలతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడిలో రాణిస్తున్న మోక్షధృతి



మోక్షధృతికి ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న నాట్యాచార్యులు శేషుబాబు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 29:** కూచిపూడి నాట్యాన్ని అద్భుతంగా చేసి అందరిని మెప్పించిన కళాకారిణి మోక్షధృతి అభినందనీయురాలని యక్షగాన కంఠీరవ, ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యులు పసుమర్తి శేషుబాబు అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్ కు చెందిన మోక్షధృతి నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్ఫూర్తి నేషనల్ డాన్స్ ఫెస్ట్–2025 కార్యక్రమంలో కూచిపూడి నృత్య కళాకారిని మోక్షధృతి పాల్గొని అత్యంత ప్రతిభ పాటలను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు దోసపాటి శంకర్, ప్రవర్తిలను అభినందించి శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. నాట్య కళాకారిణి మోక్షధృతిని ప్రఖ్యాత కూచిపూడి నాట్యాచార్యులు డాక్టర్ పసుమర్తి శేషుబాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, నృత్యాచార్యులు, నాట్య గురువులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు నూతన కార్యవర్గం ఎన్నిక

**కీసర, ఏప్రిల్ 29:** కీసరలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని మే 1వ తేదీన ఎన్నుకోనున్నట్లు మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్‌లు తెలిపారు. అంబేద్కర్ వారసులందరు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



మేడ్చల్: అత్వెల్లికి చెందిన లక్ష్మణ్‌కు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్/శామీర్‌పేట్, ఏప్రిల్ 29:** ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరూ సాద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తూంకుంట మున్సిపాలిటీకి చెందిన బానాల రాజేశ్వరికి,రూ. 33,000,రాజ బొల్లారం తండాకు చెందిన దీరావత్ సక్కుబాయిరూ.49,500 ,మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లికి చెందిన గోగికర్ లక్ష్మణ్‌కు రూ.1. 54 మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును వారికి ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, హరత్ రెడ్డి, మాలోత్ రవి నాయక్, గుగులోత్ రాజేందర్ నాయక్, బాలరాజ్ నాయక్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మండల రవి కుమార్, 2వ వార్డు అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు నవీన్ రెడ్డి, గడ్డం రాజ్ కుమార్, గోగికర్ హరి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### కార్యకర్త మృతి..ఎమ్మెల్యే నివాళి

**మేడ్చల్‌రూరల్,ఏప్రిల్ 29:** బీఆర్ఎస్ కార్యకర్త మృతికి ఎమ్మెల్యే మల్లారెడ్డి సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. మేడ్చల్ మండలంలోని మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మహేంద్ర చారి అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే మంగళవారం మైసిరెడ్డిపల్లిలోని అతని ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు.అతని కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ సురేష్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడు దయానంద యాదవ్, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, నాయకులు సుదర్శన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తిమార్గమే ప్రశాంతతకు నిలయం

**జవహర్‌నగర్:** భక్తిమార్గమమే ప్రశాంతతకు నిలయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రేణుకాఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, లావణ్యసతీష్‌గౌడ్, సంగీతారాజశేఖర్, పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు నవీన్‌గౌడ్, నర్సింహాయాదవ్, కృష్ణాగౌడ్, మహేశ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



మేసిరెడ్డిపల్లిలో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మహేంద్ర చారికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



రేణుకాఎల్లమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

## ఇండ్ల లబ్ధిదారుల పరిశీలనను వెంటనే పూర్తి చేయాలి



మేడ్చల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా

**మేడ్చల్, ఏప్రిల్ 29:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్త అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 19,9 వార్డుల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల్లో పరిశీలన పూర్తి చేసి, అర్హుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు.

## కాప్రా చెరువు పరిరక్షణ అందరి బాధ్యత



కాప్రా చెరువు పరిసరాల్లో చెత్తను తొలగించి, మినీపాండ్ వద్ద సందడి చేసిన సైనిక్‌పురి బీఎస్ఆర్‌కేవీ విద్యార్థులు, కాప్రాలేక్ రివైవల్ గ్రూప్ సభ్యులు

**కాప్రా,ఏప్రిల్29:** కాప్రా చెరువు వద్ద సైనిక్‌పురిలోని భవన్స్ శ్రీరామకృష్ణ విద్యాలయ( బీఎస్ఆర్‌కేవీ) విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది మంగళవారం సందడి చేశారు. కాప్రా చెరువు పరిరక్షణకోసం కృషి చేస్తున్న కాప్రా లేక్ రివైవల్ గ్రూప్ సభ్యులు, ఇకో వారియర్స్, పర్యావరణాభిలాషులతో కలిసి చెరువు, మినీపాండ్ పరిసరాల్లో చెత్తా చెదారాన్ని తొలగించారు. కాప్రా చెరువును పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, చెరువుకు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కాప్రా లేక్ రివైవల్‌గ్రూప్ సభ్యురాళ్లు మనోజ్ఞారెడ్డి, అజితా మారు,మీనా రవీంద్రన్, ఇతర ప్రతినిధులు అన్నారు. చెరువును పరిరక్షించేందుకు, చెరువు పరిసరాల్లో పర్యావరణ కార్యకలాపాల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహిస్తామని బీఎస్ఆర్‌కేవీ ప్రిన్సిపాల్ వినీతా సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఆర్‌కేవీ విద్యార్థులతో పాటు, పూర్వవిద్యార్థులు, పర్యావరణ అభిలాషులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అభివృద్ధే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలి



సిబ్బందిని సన్మానించి నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేసిన డీఎం

**బోడుప్పల్,ఏప్రిల్ 29:** ఆర్టీసీ సంస్థ అభివృద్ధే ప్రతి ఉద్యోగి లక్ష్యం కావాలని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత సూచించారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రగతి చక్రం త్రైమాసిక పురస్కారాల్లో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఉద్యోగులకు అభినందన సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అత్యధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లు, ఇందనం ఆదాచేసిన డ్రైవర్లు, బస్సులను సక్రమంగా మెయింటెనెన్స్ చేసిన మెకానిక్‌లను శాలువాలతో సన్మానించి నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) శేషి రెడ్డి, ఈడబ్ల్యూబీ సభ్యులు పద్మావతి, వెంకటేష్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం



మహ్మద్ సిద్ధిక్

**ఉప్పల్, ఏప్రిల్ 29:** ముస్లిం మైనార్టీ జేఏసీ నాచారం డివిజన్ కన్వీనర్‌గా మహ్మద్ సిద్ధిక్ ఎన్నికైనారు. నాచారంలోని బీఎస్ఏ కార్యాలయంలో మం గళవారం జరిగిన సమావేశంలో నియామకం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**శామీర్ పేట్, ఏప్రిల్ 29 :** చికిత్స పొందు ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ తండాకు చెందిన ధరావత్ దేవ( 35), ప్లంబర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య మమత, కొడుకు ఉన్నాడు. ఈ నెల 27న రాత్రి గ్రామ పరిధిలో అతని తలకు గాయలతో రోడ్డు పక్కన పడి ఉన్నాడు. చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. దేవ ప్రమాదంపై గ్రామ స్తులు, బంధువులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్య,పరిశ్రమల మధ్య అంతరం తగ్గాలి



కాప్ జెమిని ప్రతినిధులతో ఒప్పందం చేసుకుంటున్న సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి

**మేడ్చల్,ఏప్రిల్29:** విద్య,పరిశ్రమల మధ్య అంతరం తగ్గాలని, విద్యార్థి దశలోనే అన్ని నైపుణ్యాలను పెంపొందించు కొని, నేరుగా పరిశ్రమలో పని చేసే పరిజ్ఞానాన్ని సముపార్జించాలని సీఎంఆర్ చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ సెట్, కాప్ జెమిని కంపెనీతో మంగళవారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో భాగంగానే కాప్ జెమినితో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. చివరి సంవత్సర విద్యార్థులకు వ్యాపారవిభాగాలకు సంబంధించిన టెక్నాలజీలో శిక్షణనిస్తుందని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాప్ జెమిని ప్రతినిధులు బాలాజీ రాజ గోపాలన్, అమర్ జీత్, ప్రసాద్, సౌరబ్ నారాయణ్ బిశ్వాస్, సీఎంఆర్ సీఈవో అభినవ్ రెడ్డి, డైరెక్టర్ నారాయణ, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ డీన్ డాక్టర్ హిమబిందుపాల్గొన్నారు.

## పగిలిన మ్యాన్‌హోల్‌పై మూత



**కీసర, ఏప్రిల్ 29:** కీసరలోని బొడ్రాయి వద్ద మ్యాన్‌హోల్ పగిలిపోయి పెద్ద రంధ్రం ఏర్పడింది. ఈ రంధ్రం రోడ్డు మధ్యలో ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రమాదం జరుగకముందే మ్యాన్‌హోల్‌కు మూత ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఫ్యాన్ల తయారీ కంపెనీలో అగ్ని ప్రమాదం

**మేడ్చల్, ఏప్రిల్ 29:** ఫ్యాన్ల తయారీ కంపెనీలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బాసరేగడిలో ఉన్న ఫ్యాన్లను తయారు చేసే కేకేసీ ఎలక్ట్రికల్స్ కంపెనీలో సోమవారం అర్ధరాత్రి తర్వాత అగ్ని ప్రమాదం జరిగింది. ఉవ్వెత్తున్న మంటలు చెలరేగాయి.

భారీ ఎత్తున పొగ కమ్ముకుంది. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక దళం సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కంపెనీలో సరియైన రక్షణ సౌకర్యా లు లేని కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్టు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

కొత్త నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. నష్టం అంచనాను నిర్వాహకులు, అధికారులు వెల్లడించలేదు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్ :** ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన మనోజ్ మెహతో (40) భార్య పిల్లలతో కలిసి నగర శివారు దేవారాంజల్ నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకునే వాడు. ఐదుగురు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బందులకు గురై మనస్థాపంతో 28న రాత్రి ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తెలిసిన సమాచారం మేరకు పోలీసులకు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

# గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకులు, సభ్యులు

**మేడ్చల్, ఏప్రిల్ 29:** గొర్రెలు, మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకల కుమార్, ఎక్కలదేవి కొమురయ్య డిమాండ్ చేశారు. మేడ్చల్ పట్టణంలోని మల్లన్న ఆలయంలో మంగళవారం గొర్రెలు, మేకల పెంపకందారుల మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైన గొర్రెలు, మేకల పెంపకం దారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. గొర్రెలు, మేకలు మేపడానికి స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం రాయితీపై దాన సరఫరా చేయాలన్నారు. గొర్రెల మేకలకు ప్రభుత్వమే ఉచితంగా బీమా చేయాలని, మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు వేయాలన్నారు. దవాఖానల్లో వ్యాక్సిన్లు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్ల దాటిన గొర్రెల కాపరికి రూ.5వేల పింఛన్ ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతున్న గొర్రెల కాపరికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,కేంద్ర ప్రభుత్వం ఎన్ఎల్ఎం పథకంలో గొల్ల కురుమ యువతకు 50 శాతం రాయితీపై ఫామ్స్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని, దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మేడ్చల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేయాలని వారు డిమాండ్ చేశారు.

### జీఎంపీఎస్ మేడ్చల్ కార్యవర్గం

గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మేడ్చల్ మండలం నూతన కార్యవర్గాన్ని 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సల్లపెద్ద కృష్ణ, ప్రధాన కార్యదర్శి కౌడి శ్రీశైలం, గౌరవ అధ్యక్షుడిగా బుల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులుగా కురుమ పర్వతాలు, మాసిని మల్లేష్, సందపురం మల్లేష్, ఎర్రోళ్ల అశోక్, సహాయ కార్యదర్శులుగా ఇట్టబోయిన అనిల్ కుమార్, స్నానం కృష్ణ, చీరల సందీప్, దాసారం వెంకటేష్ , సభ్యులుగా బండ నాగరాజు, బొల్లి మహేష్ ,పయ్యాల సత్యనారాయణ, ఎర్రగుళ్ల రవి, వడ్డేపల్లి పోచయ్య, పింజరుల కనకరాజు, గాయత్రి కృష్ణ , మద్దెల బాల నరసింహ, బుల్ల బోయిన. చిన్న తుప్పతి కుమార్. చీరల సాయికుమార్, మామిళ్ళ ఆనంద్,సీహెచ్ యాదగిరి, నిమ్మల కిశోర్‌ను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, సానం మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి భావని వెంకటేశం, మాజీ కౌన్సిలర్ గా కౌడి మహేష్, మందపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధిక గుప్తా

**దుండిగల్ :** మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మంగళవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పర్యటించారు. గాగిల్లాపూర్ తండా–2 లోని రాంకీ డంపింగ్ యార్డ్‌ని సందర్శించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో వెలువడే చెత్తను ప్రాసెసింగ్ చేయటానికి అవసరమైన సలహాలు, సూచనలు తెలియ చేశారు. డంపింగ్ యార్డ్ నుంచి చెత్తాచెదారం బయటకు రాకుండా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించిచారు. కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీ, గండి మైసమ్మ దుండిగల్ తాసిల్దార్ మతిన్, బాచుపల్లి తహసిల్దార్ పూల్ సింగ్, అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి కృత్రిమ కాలు వితరణ




ఆర్టిఫిషల్ కాలును అందజేస్తున్న సంస్థ నిర్వాహకులు

**మియాపూర్ :** పుట్టుకతో దివ్యాంగురాలైన గృహిణి ఇబ్బందులు తెలుసుకున్న భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ వారు సాయం చేయడానికి ముందుకు వచ్చారు. విశాఖపట్నంనకు చెందిన కె.నాగమణికి ఒక కాలు చిన్నగా ఉండడంతో ఆర్టిఫిషల్ కాలును సంస్థ ద్వారా మంగళవారం అందజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. భర్త చనిపోయి.. ఇద్దరు పిల్లలతో ఇబ్బంది పడుతున్నదని తమ దృష్టికి రావడంతో ఆర్టిఫిషల్ కాలు అందించామన్నారు. నాగమణి మాట్లాడుతూ.. సేవా సంస్థ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిల్లల చదువు నిమిత్తం దాతలు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నరేందర్, మధు, స్వామి, రఘు, కిరణ్ గుత్తికొండ, మెరుగు శివకృష్ణ, నాగరాజు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఇద్దరికి రిమాండ్

**పీర్జాదిగూడ ఏప్రిల్ 29:** మేనేజ్‌మెంట్ కోటా లో ఇంజినీరింగ్ సీట్లు ఇప్పిస్తానని పలువురిని మోసం చేసి డబ్బులు కాజేసిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబాద్‌కు చెందిన బానో తు రవి, ఎల్బీనగర్‌కు చెందిన మంగీలాల్ కలిసి పీర్జాదిగూడకు చెందిన మాచర్ల రాము, బాగు స్వామి, చిర్రగోని నరేష్‌ల కుమారులకు మేనేజ్ మెంట్ కోటాలో పలు కళాశాలలో ఇంజినీరింగ్ సీట్లు ఇప్పిస్తానని వారిని నమ్మించి ఫేక్ ప్రొవిజన్ అలాట్మెంట్ ఆర్డర్ కాపీలు చూపించి వారి వద్ద నుంచి రూ.6.50లక్షలను తీసుకున్నారు. అలాట్మెంట్ ఆర్డర్ కాపీ నకిలీదని తెలియడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు సోమవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా బానోతు రవి, మంగీలాల్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ తరలించారు.వీరిద్దరికి సహకరించిన సత్యనారాయణ వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (ఈవినింగ్) కోర్సుల సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

## ఎండీహెచ్ఎం పరీక్ష ఫీజు స్వీకరణ

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండీహెచ్ఎం నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును వచ్చే నెల 5వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా నిజాంపేట్ జడ్పీ హెచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు



నర్సింహులు

**దుండిగల్ :** నిజాంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పర్మగళ్ల నర్సింహులు స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా ఎంపికయ్యారు. పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర స్థాయిలో అన్ని జిల్లాల ప్రభుత్వ ఉపాధ్యాయులకు నిర్వహించిన ఇంటర్వ్యూ, డెమోల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు, హైస్కూల్ టీచర్స్ నుంచి సబ్జెక్టుకు పది మంది చొప్పున ఎస్.ఆర్.పి. (స్టేట్ రిసోర్స్ పర్సన్) గా ఎంపిక చేసినట్లు ఈ సందర్భంగా నర్సిములు తెలిపారు. తమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నర్సిములు మాథ్స్ స్టేట్ రిసోర్స్ పర్సన్ గా ఎంపిక కావడంపై హెచ్ఎం రఘునాథ్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## జేఎన్టీయూహెచ్ జేఏసీ మహిళా కమిటీ ఎన్నిక

**కేపీహెచ్‌బీ కాలనీ :** జేఎన్టీయూహెచ్ జేఏసీ మహిళా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం యూనివర్సిటీలో జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షురాలిగా డి.రచన ఉపాధ్యక్షులుగా వి. రచన, సంధ్య కార్యవర్గ అధ్యక్షులుగా జాహ్నవి, సుస్మిత, సెక్రటరీలుగా శిరీష, స్రవంతి, జనరల్ సెక్రెటరీలుగా సాహితీ ప్రియ, సుప్రియ, భార్గవి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లుగా ఐశ్వర్య, శివాని, టెక్నికల్ సెక్రటరీగా రిహారిక, సోషల్ సర్వీస్ సెక్రటరీగా మధురిమ, కో – ఆర్డినేటర్లుగా స్ఫూరిత, శరణ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా స్నేహ ఎన్నికయ్యారు. యూనివర్సిటీలో విద్యార్థినుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

## సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**కొండాపూర్, ఏప్రిల్ 29 :** చందానగర్ సర్కిల్ –21 పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపును మంగళవారం డీసీ మోహన్ రెడ్డి సందర్శించారు. కరాటే పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. డీసీ మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం చేకూరుతుందన్నారు.